www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 207 | శుక్రవారం | 20 - 12 - 2024 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## బాబు జగజ్జీవన్ రావు కాంస్య విగ్రహ ఆవిష్కరణ



3


- ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ ఏ1
- ఫార్ములా ఈ రేసు కేసులో ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు
- ఏసీబీకి ఫిర్యాదు చేసిన పురపాలక కార్యదర్శి దానకిశోర్
- 'ఫార్ములా ఈ' నిర్వహణకు మూడు పార్టీల ఒప్పందం

# ముందు నోటీసులు.. తర్వాత అరెస్టులు

తొలిఅడుగు, హైదరాబాద్ : ఫార్ములా ఈ కారు రేసు కేసులో ఏసీబీ కేసు పెట్టింది. ఫిర్యాదు అందిన 24 గంటల్లోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. నాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను ఏ1గా పేర్కొంది. అప్పటి పురపాలక శాఖ కార్యదర్శి అర్వింద్‌కుమార్‌ను ఏ2గా, నాటి హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఏ3గా పేర్కొంది. కేటీఆర్ తదితరులపై అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 13(1),(ఏ) రెడ్ విత్ 13(2) సెక్షన్ 409, 120 బి ప్రకారం కేసు నమోదు చేశారు. మరి కొంతమంది అధికారులను సైతం ఎఫ్ఐఆర్‌లో చేర్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం కేటీఆర్‌కు నోటీసు ఇచ్చి.. ఆ తర్వాత లేదా అదే రోజు అరెస్టు చేసే దిశగా ఏసీబీ అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌ను విచారించేందుకు అనుమతి ఇవ్వాలంటూ కొద్ది కాలం కిందట రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కోరిన విషయం తెలిసిందే. ఆయన నుంచి అనుమతి వచ్చిన తర్వాత దీనిపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించారు. కేసును ఏసీబీకి పంపాలని క్యాబినెట్‌లో నిర్ణయించారు. సంబంధిత పత్రాలను సీఎస్ శాంతికుమారి ఏసీబీకి పంపించారు. ఫార్ములా ఈ కారు రేసుకు సంబంధించిన సవివరమైన ఫిర్యాదును పురపాలక శాఖ కార్యదర్శి దానకిషోర్ ఏసీబీకి పంపారు. బుధవారం సాయంత్రం ఐదున్నరకు ఫిర్యాదు అందింది. దానిని పరిశీలించిన తర్వాత ఏసీబీ డీజీ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు గురువారం నాలుగు గంటలకు కేటీఆర్ తదితరులపై ఏసీబీ సీఐయూ యూనిట్ డీఎస్పీ మజీద్ ఖాన్ ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. సదరు కాపీలను ఏసీబీ కోర్టుకు పంపారు.

మీకు ఎకరం భూమి ఉంది! అందులో ఎగ్జిబిషన్ పెట్టుకుంటామంటూ 'ఎ' వచ్చారు! దానికి విస్తృత ప్రచారం కల్పిస్తానంటూ 'బి' వచ్చారు! కొన్ని రోజుల తర్వాత నష్టం వస్తోందని 'బి' వెళ్లిపోయారు! నిజానికి, ఇక్కడ ఎగ్జిబిషన్‌కు భూమి ఇవ్వడం వరకే మీ బాధ్యత. కానీ,

2



## ఎంపీల ఫిర్యాదులు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : పార్లమెంట్ ఆవరణలో ఇవాళ జరిగిన ఘటన పట్ల ఎన్డీఏ ఎంపీలు.. పార్లమెంట్ స్ట్రీట్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనురాగ్ ఠాకూర్, బాన్సురి స్వరాజ్‌తో పాటు మరో ఎంపీ.. పోలీసు స్టేషన్‌కు వెళ్లి రాహుల్ గాంధీ కి వ్యతిరేకంగా ఫిర్యాదు నమోదు చేశారు. రాహుల్ గాంధీ భౌతిక దాడి జరిపారని, రెచ్చగొట్టినట్లు ఆ ఫిర్యాదులో

2

## చట్టాలు చెట్ల నరికివేతకు కాదు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : చట్టాలు ఉన్నది చెట్లను కాపాడటానికే కానీ, వాటిని నరికివేయడానికి కాదని సుప్రీంకోర్టు బుధవారం చెప్పింది. అనధికారిక చెట్ల నరికివేత, ఢిల్లీ చెట్ల పరిరక్షణ చట్టం, ఇతర చట్టాల అమలుకు సంబంధించిన అంశాలపై సర్వోన్నత న్యాయస్థానం బుధవారం విచారణ జరిపింది. పర్యావరణవేత్త ఎంసీ మెహతా 1985లో దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) నేపథ్యంలో ఈ విచారణ జరిగింది. చెట్ల సంఖ్యను లెక్కగట్టి, వాటిని పరిరక్షించేందుకు చేపట్టవలసిన

2

## ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలపై కేబినెట్‌లో చర్చ



తొలిఅడుగు, న్యూఢిల్లీ : అమరావతి అభివృద్ధిలో మరో ముందడుగు పడింది. మూడేళ్లలో నిర్మాణాలను పూర్తిచేయాలని ఆంధ్రప్రదేశ్ కేబినెట్ నిర్ణయించింది. 45 పనులకు 33వేల కోట్ల నిధులు ఖర్చు చేసేందుకు సీఆర్‌డీఏకు అనుమతిచ్చింది. పోలవరం ఎడమ కాల్వ రీటెండరింగ్‌కు ఆమోదం తెలిపింది. మరోవైపు అమిత్‌షాపై

2


## సూసైడ్ స్పాట్‌గా బాసర గోదావరి



తొలిఅడుగు, బాసర : ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధలు, అనారోగ్య సమస్యలు, మానసిక వేదింపులు, క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు.. ఒక్కటేమిటి అన్నింటికి శాశ్వత పరిష్కారం ఆ చోటే అన్నట్టుగా మారింది అక్కడి గోదావరి బ్రిడ్జ్. ఏ కష్టమొచ్చినా ఏ నష్టమొచ్చినా ప్రాణాలు తీసుకోవాలన్న ఆలోచన రావడమే ఆలస్యం

2

## జమ్మూ కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్



తొలిఅడుగు, శ్రీనగర్ : జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు ఉగ్రవాదులు హతం కాగా.. ఇద్దరు సైనికులు తీవ్రంగా గాయపడ్డారు. కుల్గాం జిల్లాలో గురువారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది.

2

# చంద్రబాబు చంద్రముఖిలా మారాడు

తొలిఅడుగు, అమరావతి : 'రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, చంద్రముఖిలా మారిపోయాడు' అని వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విమర్శించారు. తాడేపల్లిలోని తన నివాస ప్రాంగణంలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఉమ్మడి అనంతపురం జిల్లా వైసీపీ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. 'రాష్ట్రంలో ఇసుక, లిక్కర్ మాఫియా నడుస్తోంది. కుంభకోణాలకు రాష్ట్రం కేరాఫ్ అడ్రసగా మారిపోయింది. ఇలాంటి సమయంలో వైసీపీ నేతలంతా గొంతు విప్పాలి. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. ప్రభుత్వాన్ని నిలదీయాలి. వైసీపీ నేతలందరికీ నేను, పార్టీ

2



## ఇక ఇతర దేశాల రాజకీయాలపై దృష్టి



తొలిఅడుగు డెస్క్ : అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌నకు వేల కోట్ల రూపాయలను ఖర్చు చేయడమే కాక, అతని తరపున స్వయంగా ప్రచారం చేసి గెలుపులో కీలక పాత్ర పోషించిన ప్రపంచ

2

# ఎంపీల ఫిర్యాదులు

**మొదటిపేజీ తరువాయి**

పేర్కొన్నారు. ఠాకూర్, స్వరాజ్‌తో పాటు టీడీపీ ఎంపీ కూడా వెళ్లారు. భౌతిక దాడి ఘటన నేపథ్యంలో రాహుల్ గాంధీపై ఫిర్యాదు ఇచ్చినట్లు అనురాగ్ ఠాకూర్ తెలిపారు. పార్లమెంట్ మకర ద్వారం వద్ద ఇండియా కూటమి, బీజేపీ ఎంపీలు ఇవాళ ఘర్షణకు దిగారు. పార్లమెంట్ లోపలికి వెళ్తున్న ఇండియా కూటమి నేతలకు అడ్డుగా బీజేపీ ఎంపీలు నిలబడ్డారు. ఆ సమయంలో తోపులాట జరిగింది. అయితే అక్కడ ఉన్న ఎంపీ ప్రతాప్ సారంగీ గాయపడ్డారు. రాహుల్ గాంధీ నెట్టివేయడం వల్లే తాను కిందపడిపోయినట్లు సారంగీ వెల్లడించారు. కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌లు కూడా గాయపడ్డారు. సారంగీ, రాజ్‌పుత్ ఆరోగ్యం గురించి ప్రధాని మోదీ ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు. ఘటనపై దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు. కాంగ్రెస్ ఎంపీలు కూడా బీజేపీపై ఫిర్యాదు చేశారు. పార్లమెంట్ స్ట్రీట్ పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు అందజేశారు. దీంట్లో ఆ పార్టీ మహిళా ఎంపీలు కూడా ఉన్నారు.

# సూసైడ్ స్పాట్‌గా బాసర గోదావరి

**మొదటిపేజీ తరువాయి**

ఆ వంతెన వద్దకు వెళ్లడం.. క్షణాల్లో ప్రాణాలు తీసుకోవడం.. అంతలోనే విషాద వార్తలు వినాల్సి రావడం. ఇది నిజామాబాద్ నిర్మల్ జిల్లాల సరిహద్దు బాసర గోదావరి వద్ద పరిస్థితి. ఒకటి కాదు రెండు కాదు ఏడాదికి పదుల సంఖ్యలో ఆత్మహత్యలు , వందల సంఖ్యలో ఆత్మహత్య యత్నాలు అన్నట్టుగా మారి.. ఆత్మహత్యలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోంది. అలాంటి సూసైడ్ స్పాట్‌ను రక్షణ వలయంలోకి తీసుకొచ్చి ఆత్మహత్యలకు చెక్ పెట్టేందుకు రెడీ అయ్యారు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల. సరిహద్దు జిల్లా పోలీసుల సమన్వయంతో ఈ సూసైడ్ స్పాట్‌ను సేఫెస్ట్ ఏరియాగా మలిచేందుకు రంగంలోకి దిగారు. జ్ఞాన సరస్వతి కొలువైన బాసరలో భవిష్యత్తుపై నమ్మకం పెరిగేలా నిర్ణయాలు ఉండాలి కానీ చావుకేకలు వినిపించకూడదని ఫిక్స్ అయిన నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిలా.. వంతెన వద్ద ఆ దిశగా ఏర్పాట్లు చేసేందుకు పూనుకున్నారు. గతంలోకి వెళితే.. నిర్మల్-నిజామాబాద్ జిల్లాల మధ్య బాసర వద్ద ఉన్న గోదావరి నది ఈ రెండు జిల్లాల వాసులతో పాటు పొరుగునే ఉన్న మహారాష్ట్ర వాసుల ఆత్మహత్యలకు వేదికగా మారింది. గత ఐదేళ్లలలో 108 మంది ఆత్మహత్యచేసుకోగా.. 86 మంది ఆత్మహత్య యత్నాన్ని స్థానికులు అడ్డుకున్న పరిస్థితి. నిర్మల్ జిల్లా వైపు బాసర గ్రామం ఉండగా.. నిజామాబాద్ జిల్లా వైపు యంచ గ్రామం ఉంది. ఎక్కువగా నిజామాబాద్ జిల్లా వాసులే ఈ వంతెన వద్ద ఆత్మహత్య చేసుకోగా.. మహారాష్ట్ర నాందెడ్ జిల్లా వాసులు సైతం తనువు చాలించేందుకు ఈ పవిత్ర గోదావరి అడ్డాగా మలుచుకోవడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా ఈ ఏడాదిలో బాసర వైపు 12 , యంచ వైపు 10 ఆత్మహత్యలు నమోదవగా.. మరో 14 మందిని స్థానికులు కాపాడారు.

# ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలపై కేబినెట్‌లో చర్చ

**మొదటిపేజీ తరువాయి**

విపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు చంద్రబాబు. ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలపై ఆంధ్రప్రదేశ్ కేబినెట్‌లో ఆసక్తికర చర్చ జరిగింది. అంబేద్కర్ విషయంలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించిందన్నారు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. కాంగ్రెస్ హయాంలో అంబేద్కర్‌కు తగిన గౌరవం లభించలేదన్నారు. కాంగ్రెస్ హయాంలోనే అంబేద్కర్ ఎన్నికల్లో ఓడిపోయారని చంద్రబాబు నాయుడు గుర్తించారు. మాజీ ప్రధాని వీపీ సింగ్ హయాంలో పార్లమెంట్ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారన్నారు. అంబేద్కర్‌కు ఎవరి ద్వారా గుర్తింపు వచ్చిందనే అంశంపై చర్చించాల్సిన అవసరం ఉందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు.

21 అంశాలపై ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. మూడేళ్లలో అమరావతిలో నిర్మాణాలు పూర్తి చేయాలని ఏపీ కేబినెట్ నిర్ణయించింది. హడ్కో ద్వారా 11వేల కోట్లు రుణం తీసుకునేందుకు అనుమతిచ్చింది. జర్మనీకి చెందిన కేఎఫ్‌డబ్ల్యూ ద్వారా 5వేల కోట్ల రుణానికి ఆమోదం తెలిపింది. 45 పనులకు 33వేల కోట్ల నిధులు ఖర్చు చేసేందుకు సీఆర్‌డీఏకు అనుమతిచ్చింది. పది జిల్లాల్లోని బుడమేరు వరద ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్‌కు ఆమోదం తెలిపింది కేబినెట్. ధాన్యం కొనుగోలు కోసం మార్క్‌ఫెడ్ ద్వారా వెయ్యి కోట్ల రుణానికి ఆమోదం తెలిపింది. పోలవరం ఎడమ కాల్వ రీటెండరింగ్‌కు అనుమతిచ్చింది., పుంగనూరు బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులకు ఆమోదం తెలిపింది.

క్లీన్ ఎనర్జీ కోసం ఎన్‌టీపీసీ ద్వారా పెట్టుబడుల కోసం జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసింది. లక్షా 70 వేల కోట్ల పెట్టుబడులతో విద్యుత్ ఉత్పత్తి యూనిట్‌లను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలోని 475 జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించాలని కేబినెట్ డెసిషన్ తీసుకుంది. గత ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు మంత్రి పార్థసారథి. 26 వేల 804 కోట్ల ప్రతిపాదనలు పంపి రూ.4వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని తెలిపారు.

# చట్టాలు చెట్ల నరికివేతకు కాదు

**మొదటిపేజీ తరువాయి**

చర్యలపై దృష్టి సారిస్తామని ధర్మాసనం తెలిపింది. విచక్షణ లేకుండా చెట్ల నరికివేతకు అనుమతులు ఇవ్వకుండా అధికారులు తీసుకుంటున్న చర్యలను పరిశీలిస్తామని చెప్పింది. దీనికోసం ఓ నిబంధనావళిని రూపొందిస్తామని తెలిపింది. తదుపరి విచారణ నేడు కొనసాగుతుంది.

# జమ్మూ కశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

బెహిబాగ్ ప్రాంతంలోని కద్దార్ లో ఉగ్రవాదులు నక్కి ఉన్నారని భద్రతా దళాలకు నిఘాలు వర్గాలు బుధవారం రాత్రి సమాచారం అందించాయి. ఈ నేపథ్యంలో గురువారం తెల్లవారుజామున భద్రతా దళాలకు చెందిన సైనికులతోపాటు జమ్మూ కశ్మీర్ పోలీసులు సంయుక్తంగా రంగంలోకి దిగి ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ విషయాన్ని ఉగ్రవాదులు పసిగట్టారు. దీంతో భద్రతా దళాలతోపాటు పోలీసులపైకి ఉగ్రవాదులు కాల్పులకు తెగ బడ్డారు. దీంతో భద్రతా దళాలు సైతం స్పందించి.. ఎదురు కాల్పులకు దిగాయి. దీంతో ఇరువైపులా భీకరంగా కాల్పులు చోటు చేసుకున్నాయి. ఉగ్రవాదులు కాల్పులను భద్రతా దళాలతోపాటు జమ్మూ కశ్మీర్ పోలీసులు తిప్పికొట్టారని ఇండియన్ ఆర్మీ ఉన్నతాధికారులు తమ ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు.

మరోవైపు డిసెంబర్ మాసం ప్రారంభంలోనే జమ్మూ కశ్మీర్ లోని దాచిగ్రామ్ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో ఉగ్రవాది జునైద్ అహ్మద్ భట్ ను భద్రతా దళాలు కాల్చి చంపాయి. అతడు లష్కర్ ఏ తోయిబా ఉగ్రవాద సంస్థకు చెందిన వ్యక్తి అని ఆర్మీ ఉన్నతాధికారులు వెల్లడించారు. అతడు.. గగన్ గిర్, గందర్ బల్ తదితర ప్రాంతాల్లోని పౌరులే లక్ష్యంగా చేసుకొని హతమారుస్తున్నాడని తెలిపారు.

ఇంకోవైపు.. ఈ ప్రాంతంలో ఇటీవల ఉగ్రవాదుల దాడుల ఘటనలు పెచ్చురిల్లుతోన్నాయి. ఈ నేపథ్యంలో జాతీయ భద్రత దళానికి చెందిన ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ను జమ్మూలో ఏర్పాటు చేయాలని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఆదేశాలు జారీ చేసిన విషయం విధితమే. అయితే ఈ ఏడాది జమ్మూ ప్రాంతంలోని మొత్తం 10 జిల్లాల్లో 8 జిల్లాల్లో ఉగ్రవాదుల దాడులు గణనీయంగా పెరిగాయి. ఈ దాడుల్లో మొత్తం 44 మంది మృతి చెందారు. వారిలో 18 మంది భద్రతా సిబ్బంది కాగా.. 14 మంది పౌరులు, 13 మంది ఉగ్రవాదులు ఉన్నారని అధికారులు వెల్లడించారు.

# ముందు నోటీసులు.. తర్వాత అరెస్టులు

**మొదటిపేజీ తరువాయి**

ఎగ్జిబిషన్ ఏర్పాటుకు, ప్రచారానికి కూడా మీరే ఎదురు డబ్బులు ఇస్తారా!? అది కూడా.. మీ డబ్బులు కాకుండా ఈ వ్యవహారంతో అస్సలు ఏమాత్రం ఏ సంబంధం లేని పక్క వాళ్ల డబ్బులు ఇస్తారా!? ఈ క్రమంలో అన్ని నిబంధనలను తుంగలో తొక్కుతారా!? ఏసీబీ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న దాని ప్రకారం ఫార్ములా ఈ కేసు ఇదే! హైదరాబాద్‌లో ఫార్ములా ఈ కారు రేసు నిర్వహించడానికి 2022 అక్టోబరులో మూడు పార్టీలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. వాటిలో ఒకటి.. బ్రిటన్‌కు చెందిన ఫార్ములా ఈ ఆపరేషన్స్ లిమిటెడ్ (ఎఫ్ఈవో). రెండోది, తెలంగాణ ప్రభుత్వం. మూడోది, ఏస్ నెక్ట్స్ జెన్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ (స్పాన్సర్). ఫార్ములా 1 తరహాలోనే ఫార్ములా ఈ రేసులూ జరుగుతుంటాయి. వీటి 9, 10, 11, 12 సీజన్లను హైదరాబాద్‌లో నిర్వహించడమే ఈ ఒప్పందం. దీని ప్రకారం ట్రాక్ నిర్మాణంతోపాటు మౌలిక సదుపాయాల కల్పన మాత్రమే ప్రభుత్వ బాధ్యత. ఇందులో భాగంగా మొదటి రేస్ 11.2.23వ తేదీన పూర్తయింది. ఇందుకు హెచ్ఎండీఏ రూ.12 కోట్లు ఖర్చు చేసింది. సంబంధిత ఫీజు, ఇతర చెల్లింపులను స్పాన్సర్ సంస్థ చేసింది. మొదటి సీజన్ తర్వాత





ఎఫ్ఈవోకు, స్పాన్సరర్‌కు మధ్య విభేదాలు వచ్చాయి. ఒప్పందం నుంచి ఏస్ నెక్ట్స్ జెన్ తప్పుకుంది. ఇంకా కొంత ఫీజు మొత్తాన్ని కూడా చెల్లించాల్సి ఉంది. దీంతో, పురపాలక శాఖ అధికారులు, ఎఫ్ఈవో మధ్య చర్చలు జరిగాయి. స్పాన్సర్ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని, ఫీజు కూడా ప్రభుత్వమే చెల్లించాలని భావించారు. రాష్ట్ర ప్రభుత్వమే స్పాన్సరర్‌గా ఉంటుందని మంత్రి కేటీఆర్ మౌఖికంగా చెప్పడంతో అప్పట్లో హెచ్ఎండీఏ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు చూస్తున్న పురపాలక శాఖ స్పెషల్ సీఎస్ ఫైల్ పంపారు. గత స్పాన్సరర్ స్థానంలో పురపాలక శాఖ ఉంటుందని, మొత్తం రూ.160 కోట్లు ఖర్చవుతుందని అందులో పేర్కొన్నారు. దానిపై అదే రోజు కేటీఆర్ సంతకం చేశారు.

# ఇక ఇతర దేశాల రాజకీయాలపై దృష్టి



కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఇప్పుడు ఇతర దేశాల ఎన్నికల్లో సైతం తన ప్రభావాన్ని చూపాల నుకుంటున్నారు. ప్రపంచ రాజకీయాల్లో కింగ్ మేకర్‌గా మారాలను కుంటున్నారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. అందులో భాగంగా ఆయన తొలుత యూకేపై దృష్టి సారించారు. మంగళవారం యూకే సంస్కరణల నేత నిగెల్ ఫరాజ్‌ను కలిసారు. మస్క్ ఆయనను కేవలం ప్రచారం కోసం మాత్రమే కలవలేదని, ఫరాజ్‌కు రానున్న ఎన్నికల్లో ఆయన మిలియన్ డాలర్ల విరాళాన్ని ఇవ్వనున్నారని యూకే టెలిగ్రాఫ్ ఒక వార్తా కథనంలో పేర్కొంది. 'మస్క్ మా వెనుక ఉన్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. విరాళాలకు సంబంధించి ఆయనతో చర్చలు జరుగుతున్నాయి' అని ఫరాజ్ టెలిగ్రాఫ్‌కు తెలిపారు. 'గ్లోబల్ కింగ్ మేకర్' గా మారుదామనుకుంటున్నారని టెలిగ్రాఫ్ పేర్కొంది.

# చంద్రబాబు చంద్రముఖిలా మారాడు

**మొదటిపేజీ తరువాయి**



అండగా ఉంటాం. నాయకులుగా ఎదగడానికి ఇది ఒక అవకాశం. చంద్రబాబును నమ్మడం అంటే చంద్రముఖిని లేపడమే. పులినోట్లో తలపెట్టడమే. నేను ఎన్నికల సమయంలో ఇదే చెప్పా. ఈరోజు అవన్నీ నిజమవుతున్నాయి. వైఎస్ జగన్ పలావు పెట్టాడు, చంద్రబాబు బిర్యాని పెడతాడని ప్రజలు భావించారు. ఇప్పుడు ఈ రెండూ పోయాయి. ఉన్న పథకాలు పోయాయి... ఇస్తానన్న పథకాలూ అమలు చేయడం లేదు. రాష్ట్రంలో కుంభకోణాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేల వరకు... నేతలంతా నీకింత, నాకింత అని పంచుకుంటున్నారు. ప్రభుత్వ వ్యతిరేకత వైసీపీకి సానుకూలంగా మారాలంటే ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి. ఆ దిశగా పార్టీ నేతలు అడుగులు వేయాలి' అని జగన్ పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ సర్కార్ నిరంకుశత్వంపై పోరాటం చేస్తాం

- ప్రతిపక్షాల గొంతును అణిచేందుకు ప్రయత్నం
- చర్చలంటే కాంగ్రెస్ భయపడుతోంది
- రేవంత్ కుట్రలు సాగనీవం
- భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం



తొలిఅడుగు, శేరిలింగంపల్లి: భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తుందని భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మండిపడ్డారు. కేటీఆర్ పై అక్రమంగా కేసులను బనాయిస్తున్నారన్నారని మండిపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేసుతో హైదరాబాద్ ఇమేజ్ ను పెంచారన్నారు. కానీ కాంగ్రెస్ సర్కార్ దాన్నీ జీర్ణించుకోలేక లేనిపోనివి సృష్టించి బద్నాం చేసే కుట్రలకు పాల్పడుతుందన్నారు. అసెంబ్లీ వేదికగా కేటీఆర్ సవాల్ విసిరారని, కానీ కాంగ్రెస్ బయపడి చర్చ పెట్టకుండా పారిపోయిందన్నారు. అసెంబ్లీలో చర్చ పెడితే ప్రజలకు అన్ని విషయాలు తెలుస్తాయన్నారు. ఎక్కడ నిజాలు ప్రజలకు తెలిసిపోయి కాంగ్రెస్ కుట్రలు బయటపడతాయని, అందుకే చర్చ పెట్టకుండా తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. కేటీఆర్ పై అన్యాయంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయించారని, ఇది ముమ్మాటికీ కుట్రపూరితమేనని విమర్శించారు. ఓఆర్ఆర్ పై సిట్ విచారణ అంటూ సీఎం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఔటర్ టెండర్ ల విషయంలో అవకతవకలు జరగలేదని, చట్ట ప్రకారంగా గత ప్రభుత్వం ముందుకు వెళ్లినట్లుగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. కాంగ్రెస్ నిరంకుశ పాలనపై పోరాడేందుకు భారాస శ్రేణులు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు తరిమి తరిమి కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. రానుంది భారాస సర్కార్ అని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. చర్చలంటే కాంగ్రెస్ భయపడుతోందని అందుకే సీఎం అసెంబ్లీ నుంచి పారిపోతున్నాడని .. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజల హామీలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అయిన కాంగ్రెస్ పై పోరాటం ఆపమని స్పష్టం చేశారు.

# పది వేల ఆర్థిక సాయం అందేసిన ఆనంద్ క్రిష్ణారెడ్డి




తొలిఅడుగు, బొల్లారం: బొల్లారం మున్సిపల్ పరిధిలో నివాసం ఉండే ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా విషయం తెలుసుకున్న కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చేరుకొని వారి కుటుంబ సభ్యులకు 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. బొల్లారం మున్సిపల్ ప్రాంతంలోని మల్లన్న బస్తీలో నివాసం ఉంటున్న అరుణ్ కుమార్ బీహార్ కి చెందిన వ్యక్తి. గత ఐదు సంవత్సరాల క్రితం పొట్ట గడుపు కోవడం కోసం బొల్లారం వచ్చి జీవిస్తున్నాడు. అరుణ్ కుమార్ (25 సంవత్సరాలు వయసు) నిన్న బాత్రూం కెళ్ళి పడిపోయాడు. దీంతో వెంటనే హాస్పిటల్ కి తరలించారు. అక్కడ వైద్యం కోసం రూ 50,000 వేలు కావాలనడంతో ప్రతి రోజూ డ్యూటీ కి వెళ్తే గాని పొట్ట గడవని వాళ్ల పరిస్థితి వల్ల రూ 50.000వేలు లేకపోవడంతో ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు. అనంతరం అక్కడ చికిత్స పొందుతూ అతను చనిపోవడం జరిగింది. కాలనీవాసులు బొల్లారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డికి చెప్పడంతో అరుణ్ కుమార్ మృతృదేహం చూసిన తర్వాత అతనికి ముగ్గురు పిల్లలని తెలవడంతో అందులో ఒక బాబు (పది రోజులు బాబు ) అని తెలిసిన తర్వాత చలించి పోయిన కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తన వంతుగా అంత్యక్రియల కోసం పదివేల రూపాయలు సాయం చేయడం జరిగింది. కాలనీవాసులు మాట్లాడుతూ... పిలవంగానే వచ్చి ఆ కుటుంబానికి సాయం చేసినందుకు కాలనీవాసులు కృతజ్ఞతలు చెప్పారు. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ... ఆ పేద కుటుంబం దగ్గర 50,000 ఉంటే అరుణ్ కుమార్ బతికేవాడని దయచేసి మీ కాలనీవాసులందరికీ విజ్ఞప్తి చేసుకుంటున్నాను ప్రతి ఒక్కరూ ఈఎస్ఐ,పిఎఫ్ ఉంటేనే కంపెనీలో పని చేయండి ఈరోజుల్లో ఎప్పుడూ ఎవరికీ ఎలా కష్టం వస్తుందో తెలియట్లేదు కావున మీరు తగిన జాగ్రత్తలు పాటించాలి. మీలో ఎవరైనా చనిపోతే మీ కుటుంబం అనాధ అవుతుంది ఒకసారి ఆలోచించండి కుటుంబం కోసం ముందు జాగ్రత్త పడండి అని ఆయన సూచించారు.

# సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాలుగో రోజు మేలుకొలుపు కార్యక్రమం

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 19 : సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నాడు పరవాడ మండలంలోని నాయుడుపాలెం, వాడచీపురుపల్లి, పరవాడ, వెన్నెలపాలెం, లంకెలపాలెం, గ్రామంలో నాలుగో రోజు మేలుకొలుపులు పల్లకి లో సీతారాములు విగ్రహాలను గ్రామ పురవీధుల్లో ఊరేగిస్తూ భగవంతుడు నామంతో భక్తులు సంకీర్తన చేస్తూ ఇంటింటా వీది వీదికి భగవంతుని తీసుకుని వెళ్ళడం జరుగుతుంది. ఎక్కడైతే భగవంతుని నామం దేవాలయం కేంద్రంగా జపిస్తూ ఉంటారో ఆ గ్రామం సుభిక్షంగా ఉంటుందని, ఆ గ్రామం అందరూ బాగుండాలని పెద్దలు మాట. ప్రతీ దేవాలయం కేంద్రంగా భజన, సత్సంగము, పౌర్ణమి కీ సామూహిక హారతి, నగర్ సంకీర్తన వారానికి ఒకసారి అయినా చేయాలని చెప్పడం జరిగింది. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనవరి 5వ తేదీన విజయవాడలో హైందవ శంఖారావం కోసం ఎక్కువ సంఖ్య లో సమావేశానికి హాజరు కావాలని చెప్పడం జరిగింది. ప్రతీ గ్రామంలో 100 మంది వెళ్ళె విధంగా ఇప్పుడు నుంచే ప్రయత్నాలు చేయాలని పిలుపు నివ్వడం చేయాలని చెప్పడం జరిగింది. ప్రతీ దేవాలయం కేంద్రంగా ధార్మిక జట్టు ఏర్పాటు చేయాలని,. ప్రతీ గ్రామంలో దేవాలయం కేంద్రంగా వారానికి ఒకసారి భజన, ప్రతీ నెలలో రెండో శనివారం దేవాలయం కేంద్రంగా సత్సంగము కార్యక్రమం నిర్వహించడం, ఏకాదశి కీ నగర్ సంకీర్తన, ప్రతీ పౌర్ణమి కీ సామూహిక హారతి కార్యక్రమం చెయ్యాలని., ఈకార్యక్రమంలో మాతృమూర్తులు, పెద్దలు యువకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బాబు జగజ్జీవన్ రావు కాంస్య విగ్రహ ఆవిష్కరణ



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం డిసెంబర్ 19: గనిజర్ల గ్రామంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు నూతన కాంస్య విగ్రహానికి ఏర్పాటు,విగ్రహ దాత కొర్రపాటి జోసెఫ్ ను అభినందించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రో షన్ కుమార్ మాట్లాడుతూ గణిజర్ల గ్రామంలో డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రేషన్ కుమార్ పాల్గొన్నారు గని జర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీన్మార్ తీన్మార్ డప్పులతో ఊరేగింపుగా డాక్టర్ బాబు జగజ్జీవన్ రావు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మదర్ తెరెసా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత పార్లమెంట్లో 40 సంవత్సరాలు పాటు వివిధ మంత్రి పదవులు బాబు జగజీవన్ రావు అధిరోహించారని, భారత ఉప ప్రధానిగా పని చేశారని, సమాజంలో అంటరానితనం వివక్షకపై అనేక ఉద్యమాలు పోరాటాలు జగజీవన్ రావు చేశారని అన్నారు. భారతదేశంలో సుదీర్ఘకాలం క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని కేంద్ర కార్మిక మంత్రిగా కేంద్ర కమ్యూనికేషన్ మంత్రిగా కేంద్ర రవాణా రైల్వే మంత్రిగా కేంద్ర కార్మిక ఉపాధి పునరావాస మంత్రిగా కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిగా కేంద్ర రక్షణ మంత్రిగా వివిధ శాఖలలో అనేక మంత్రి పదవులు అధిరోహించారని, కుల వివక్ష, అంటరానితనంపై అనేక సామాజిక ఉద్యమాలు చేసిన గనుడని ఎమ్మెల్యే కొనియాడారు ప్రతి ఒక్కరూ చదువుకొని జ్ఞానము సంపాదించి మంచి పౌరులుగా ఎదిగి సమాజంలో మంచి ఉన్నత స్థితిలో ఉండాలని పేర్కొన్నారు అక్షర జ్ఞానమే మనకు జ్ఞాన సంపదని, అసమానతలు సామాజిక రుగ్మతలపై అనేక పోరాటాలు చేసిన సామాజిక ఉద్యమ నాయకుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు దళిత నాయకులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 19 : భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సిద్దిపేటలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నుండి పాత బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీలో పాల్గొని వారికి మద్దతు తెలిపిన సిద్దిపేట జిల్లా నాయకత్వం. ఈ కార్యక్రమంలో యూఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి చంద్లాపురం మధు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల మంది సమగ్ర శిక్షా ఉద్యోగులు దాదాపు 12 సంవత్సరాల నుండి తక్కువ వేతనానికి ఎక్కువ పని చేస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారు. అలాంటి వారికి ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గత సంవత్సరం గద్దెనెక్కకముందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు మేం అధికారంలోకి వస్తే చాయి తాగినంత సేపట్లో మీ సమస్యలు పరిష్కరిస్తామంటూ హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా పరిపాలన చేపట్టి సంవత్సరం గడుస్తుంది అయినప్పటికీ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం వైపు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలల్లో తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గానికి, ప్రజా ప్రతినిధులకు,రాష్ట్ర ప్రజానీకానికి తెలిసేలా రోడ్డెక్కి వారి సమస్యల పరిష్కారం కోసం గత 13 రోజుల నుండి నిరంతరాయంగా పోరాటాలు నిర్వహిస్తుంటే ప్రజా పాలన అందిస్తున్నామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం వారిని పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం ద్వారా అధిక భారం దాదాపు 60 శాతం కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది, రాష్ట్ర ప్రభుత్వం కేవలం 40 శాతం మాత్రమే భరిస్తుంది.అయినా కూడా దీనిపైన ఆలోచన చేయకుండా గతంలో నుండి ప్రభుత్వం అధీనంలో వుంటూ రాష్ట్రాభివృద్ధి కోసం ఎంతగానో శ్రమిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులను పట్టించుకోకుండా కొత్త ఉద్యోగాలను భర్తీ చేసే ఆలోచనలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వం సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు గా ఎంపిక చేయాలంటే అర్హత పొందాల్సిన ప్రభుత్వ పరీక్షలు, ఇంటర్వ్యూలు, ఇతర నైపుణ్యాలు అన్నిటిలో అర్హత పొందిన వీరిని రెగ్యులరైజ్ చేయకుండా పనిచేయించుకోవడం శ్రమదోపిడి కిందికే వస్తుంది అని అన్నారు. కాబట్టి క్రమశిక్షణగా పోరాడుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరాయంగా పోరాడుతారని అలాంటి వారికి రాష్ట్ర ప్రజలు కూడా మద్దతు తెలిపితే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏమవుతుందో ఆలోచించుకోవాలని, అంతదాకా తెచ్చుకోకముందే వీరి సమస్యలు




పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు, యుఎస్ఎఫ్ఐ నాయకులు అరవింద్, జాన్, ఆయుష్, వినయ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణి:

తొలిఅడుగు అమనగల్, డిసెంబర్ 19 అమనగల్ : అమనగల్ మున్సిపాలిటీలో గురువారం అభయ పౌండేషన్ సభ్యులు వివిధ గ్రామాలలో దుప్పట్ల పంపిణి చేశారు. సంకటోనిపల్లి, చింతలపల్లి, మంగళపల్లి లో వృద్ధులకు దుప్పట్లు ,(రగ్గులు) పంచడం జరిగింది ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి శీతాకాలంలో దుప్పట్లు పంచడం జరుగుతుందని ఈసారి గ్రామాలకు రావడం జరిగిందని తెలియజేశారు ఈ రగ్గులే కాకుండా అభయ పౌండేషన్ నుండి వ్యవస్థాపకులు బాలచందర్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని. విద్య, వైద్యము, టెక్నికల్ కోర్స్ ఇలా ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభయ పౌండేషన్ సభ్యులు మల్లికార్జున్, శ్రీనివాస్, రంజాన్ సంజీవ్ కుమార్, రవి, భగవాన్ రెడ్డి, రూపం వెంకట్ రెడ్డి, నాగభూషణం, అశోక్ మరియు గ్రామ సభ్యులు పాల్గొన్నారు.



## అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 19 : దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా దుబ్బాక మండలం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ చర్లపల్లి బాల్ రెడ్డి మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందని అన్నారు. అ సెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ప్రభుత్వం ముందుకెళ్లుందన్నారు. సర్వే ఆదా రంగా అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తారన్నారు. ఎవరైనా ఇల్లు ఇప్పిస్తాము డబ్బు లు అడిగితే మా దృష్టికి తీసుకురావాలన్నారు. మా ప్రభుత్వం అలాంటి వాటికి స్థానం ఉండదని పేదలకు అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయనివారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భారత రాజ్యాంగ నిర్మాత పై అమిత్ షా అహంకారపు మాటలు

**- ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవులపల్లి రాజేందర్**




తొలి అడుగు, నంగునూరు, డిసెంబర్ 19 : బిజెపి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని నిన్న నిండు రాజ్యాంగ సభలో అవమానిస్తూ. వ్యంగ్య వ్యాఖ్యలు చేసినందుకు ఈరోజు నంగునూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధికార ప్రతినిధి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి దేవులపల్లి రాజేందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్. అంబేద్కర్. అంబేద్కర్. అంబేద్కర్. నామ జపం ఇప్పుడు ఫ్యాషన్ అయిపోయిందని. అన్నిసార్లు దేవుడు పేరును స్మరిస్తే 7 జన్మల పాటు స్వర్గ ప్రాప్తి పొందేవారు అని హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో చెప్పింది. బిజెపి మనసులో ఉన్న మాట బయటకు వచ్చిందని దానికి నిదర్శనమని దేవులపల్లి రాజేందర్ ఆరోపించారు.

మంత్రిగారు మేము డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను నమ్మేవాళ్లం. అంబేద్కర్. వారసులం ఎప్పటికీ అంబేద్కర్ను స్మరించుకుంటూనే ఉంటామని కొని ఆడారు. అమిత్ షా అంబేద్కర్ గారి పై మరియు రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ మాట్లాడడం సహించం. అది సరికాదని అమిత్ షా బెషరతుగా పార్లమెంటులో బహిరంగంగా క్షమాపణ చెప్పాల్సిందే నీ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సిందే అని మండిపడ్డారు. రాజ్యాంగ స్ఫూర్తి తోటి నువ్వు కేంద్ర హెూం మంత్రిగా అయ్యానని నీకు సోయలేని భ్రమలో ఉన్నావు అంతేకాకుండా బిజెపి ,ర్ఎస్ఎస్ లకు రాజ్యాంగంపై అవగాహన గాని గౌరవం గాని లేదు. ఎన్డీఏ ప్రభుత్వ పెద్దలు చరిత్రను మార్చే విధంగా ముందుకు వెళుతున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టిఎస్ సీనియర్ నాయకులు దేవులపల్లి కనకయ్య, మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, దేవులపల్లి బొక్కల లక్ష్మణ్, దేవులపల్లి ప్రసాద్, దేవులపల్లి రాంబాబు, దేవులపల్లి రాజు, దేవులపల్లి కనకరాజు, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర నుండి వెలువడే పథకాలను ప్రజలకు తెలియజేయాలి:

**- కౌన్సిలర్లు చెక్కల లక్ష్మణ్, కృష్ణ యాదవ్**



తొలిఅడుగు, అమనగల్, డిసెంబర్ 19 : అమనగల్ మున్సిపాలిటీ పరిధి లో కేంద్రం నుండి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు , కార్యకర్తలు బూత్ కమిటీల ఇంచార్జ్, కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్, 2వార్డు కౌన్సిలర్ దుడ్డు కృష్ణ యాదవ్ కోరారు. అమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగరెడ్డిపల్లి గ్రామం 196 బూత్ కమిటీ అధ్యక్షుడిగా దుడ్డు పాపయ్య, యూత్ అధ్యక్షుడిగా కడారి వీరేష్ లను ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా శాలువాలతో సత్కరించి, నియామక పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు బీజేపీ గెలుచుకునేలా బూత్ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుడ్డు యాదయ్య, కుమ్మరి పాండయ్య, దుడ్డు నారాయణ, ఉప్పుల అల్లాజీ, సత్తు బజార్, కడారి బజార్, కుమ్మరి భాస్కర్, కవాలి రమేష్, జంతుక అల్లయ, జంతుక రమేష్, మది చందు, కటిక అల్లయ్య, పల్లె నరసింహ, మల్లేష్, పర్వతాలు, హరిదాసు, శ్రీశైలం, అల్లాజి, మహేందర్, కృష్ణ, రామచంద్రి తదితరులున్నారు.

# వెల్జాల్ గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతిపత్రం:



తొలిఅడుగు, కల్వకుర్తి, డిసెంబర్ 19 : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లోని వెల్జాల గ్రామాన్ని నూతన మండలం గా ఏర్పాటు చేయాలని వెల్జాల్, వెంకటాపూర్, చౌదర్ పల్లి, మాదాయ పల్లి, అంతారం, జూలపల్లి, చంద్రధాన, సంగాయ పల్లి గ్రామాల నాయకులతో కలిసి స్థానిక శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు, జి.శ్రీనివాస్ మూర్తి, ఎం.అంబాజీ, మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ. అంజయ్య గౌడ్, వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్, అజీజ్, సీనియర్ నాయకులు కే నర్సిరెడ్డి, సి చెన్నారెడ్డి, పి అశోక్ బాబు, ఎస్ శ్రీనివాసులు, ఎండి రహీం, రాజేందర్ రెడ్డి,ఏ రవి కిరణ్ రెడ్డి, పబ్బతి వెంకటయ్య, టి కృష్ణయ్య గౌడ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు, ఎం.డి.అరిప్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి. అబ్బాస్, యువ నాయకులు, వద్దే రాజు, చింతకాయల లక్ష్మణ్, పులిజాల విష్ణు, మిడత రమేష్, పద్ధతి రాజు, వాన రాసి గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాన వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో బహుమతి ప్రధానోత్సవం :




తొలిఅడుగు, అమనగల్, డిసెంబర్ 19 : అమనగల్ మున్సిపాలిటీలో జ్ఞాన వాహిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 10 న నిర్వహించిన వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం ఆమనగల్ మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ బస్టాండ్ హై స్కూల్ నందు జరిగింది విజేతలైన విద్యార్థులకు దాతలచే నగదు బహుమతి తో పాటు మెమొంటోస్ ఇవ్వడం జరిగింది మొదటి బహుమతిగా ప్రతి తరగతి కి 3000 /రూపాయలు రెండవ బహుమతిగా 2000/ రూపాయలు మూడో బహుమతిగా 1000/ రూపాయలు మరియు ప్రతి తరగతి విద్యార్థికి ప్రోత్సాహ బహుమతిగా 500 రూపాయలు 4 మండలాల విద్యార్థులకు ఇవ్వడం జరిగింది. నగదు దాతలు వెంకటేశ్వర థియేటర్ భారతమ్మ వాసవి ఎడ్యుకేషన్ సొసైటీ వారు ప్రవీణ్ మెడికల్ హాల్ ప్రవీణ్ గుత్తి మురారి ఆయిల్ మర్చంట్ హైమావతి రిటైర్డ్ టీచర్ మదనమోహన్ టీచర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యార్థులకు భోజన సదుపాయం చేసిన తల్లోజు వెంకటయ్య మరియు ఫౌండేషన్ అధ్యక్షులు జూలూరు రవీంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, కోశాధికారి కాడిగే సత్యం, రంగారావు, గౌరవ అధ్యక్షులు కే సత్యనారాయణ, డాక్టర్ బి శ్రీనివాస్ బిక్కుమల్ల నరసింహ కోట రామకృష్ణ తోపాటు ఫౌండేషన్ సభ్యులు ఉపాధ్యాయుల తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ పచ్చల కట్టా సోమేశ్వరాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా కొల్లూరి రాజు నియామకం

**– ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర దేవదాయ శాఖ డిప్యూటీ కమిషనర్**






తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ డిసెంబర్ : 19 భువనగిరి పట్టణంలోని అతి పురాతన స్వయంభు శ్రీ పచ్చల కట్ట చండీ సోమేశ్వరాలయం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ గా భువనగిరి పట్టణం ఇందిరా నగర్ కు చెందిన కొల్లూరి రాజును మరియు సభ్యులుగా పట్టణానికి చెందిన నరాల జంగయ్య యాదవ్, సోమ రవీందర్ రెడ్డి , బచ్చు రాజేంద్రప్రసాద్, కాల్య స్వాతి ఆలయ ప్రధాన అర్చకులు కప్పగంతుల నాగరాజు శర్మ ని ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. భువనగిరి డివిజన్ దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ వీరితో ప్రమాణస్వీకారం చేయించి బాధ్యతలు అప్పగిస్తారని సంవత్సరం పాటు వీరు బాధ్యతల్లో ఉంటారని ఉత్తర్వులలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నియామకం కాబడ్డ కమిటీ చైర్మన్ మరియు సభ్యులను ఈ రోజు భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు శాసనసభ వద్ద అభినందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఆలయ అభివృద్ధికి ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తానని అందరి సహాయ సహకారాలు మన్నలను పొంది ఆలయ అభివృద్ధికి అంకితభావంతో భక్తి భావంతో కృషి చేయాలని నూతన చైర్మన్ మరియు సభ్యులను కోరడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నియామకం కాబడ్డ కమిటీ చైర్మన్ సభ్యులు మాట్లాడుతూ మా నియామకానికి సిఫారసు చేసి సహకరించిన స్థానిక శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డికి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కి స్థానిక నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్ కి, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, తంగేళ్లపల్లి రవికుమార్, కూర వెంకటేష్ ,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తీ గార్లకి కృతజ్ఞతలు తెలపి ఆలయ అభివృద్ధికి తమ శక్తికి మించి కృషి చేస్తామని పేర్కొనడం జరిగింది.

# అమిత్ షా హెూం మంత్రి పదవికి రాజీనామా చేయాలి



తొలి అడుగు, యాదాద్రి భువనగిరి వలిగొండ, డిసెంబర్ : 19 పార్లమెంటు సాక్షిగా హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను అవమానపరిచినందుకు నిరసనగా మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం రాస్తారోకో నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ బద్ద పదవిలో ఉండి అంబేద్కర్ నే అవమానపరిచిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా పదవికి తక్షణమే రాజీనామా చేయాలని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని పలువురు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు పుర్మ అంజయ్య, ప్రధాన కార్యదర్శి కాశమల్ల శేఖర్, కోశాధికారి చలిచీమల కృష్ణ, సహాయ కార్యదర్శి కట్ట సురేష్, సీనియర్ నాయకులు సల్వాద్రి రవీందర్, నీలం నరేందర్, సల్వాద్రి నరసింహ, చిరంజీవి, ప్రణయ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు నాయకుల అక్రమ అరెస్టు

తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా , వలిగొండ డిసెంబర్ : 19 మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి ఆదేశించారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వీర్యం చేయడానికి వలిగొండ మండల మాల మహానాడు నాయకులను గురువారం తెల్లవారుజామున ఇండ్లలోకి వచ్చి అక్రమ అరెస్టు చేసి వలిగొండ స్టేషన్ కి తరలించిన పోలీసులు. ఈ సందర్భంగా మాల మహానాడు వలిగొండ మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ మాట్లాడుతూ ఇలాంటి అక్రమ అరెస్టుల వలన ఉద్యమాన్ని ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఓట్లతో అధికారంలోకి వచ్చారని గుర్తు చేశారు. అరెస్ట్ అయిన వారిలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరుమాండ్ల యాదగిరి, మండల అధ్యక్షులు కూచిమల్ల నాగేష్, సీనియర్ నాయకులు రాపోలు పవన్ కుమార్ లు ఉన్నారు.



# ఫార్మా ఇండస్ట్రీలో ఎమర్జెన్సీ ప్రిపేర్ శిక్షణ ముగింపు కార్యక్రమం

## ముఖ్య అతిథిగా విశాఖ రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి ,ఎస్పీ తుహిన్ సిన్హా

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 19 : పరవాడ జే.ఎన్.పి.సి ఫార్మాసిటీలోని ఎం.ఎ.ఎస్.ఆర్.ఎం నందు అనకాపల్లి జిల్లా పోలీస్ సిబ్బందికి గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న సేఫ్టీ ఫైవ్ ఫైటింగ్ రెస్క్యూ తదితర అంశాల మీద ఇస్తున్నటువంటి ఫార్మా ఇండస్ట్రీలో ఎమర్జెన్సీ ప్రిపేర్ మీద ఇస్తున్నటువంటి శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జెట్టి గారు, ఎస్పీ అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా విచ్చేసి ప్రసంగించారు ఈ మూడు రోజులు పోలీసు వారికి వివిధ అంశాల మీద ట్రైనింగ్ నిర్వహించినటువంటి ఫ్యాకల్టీస్ వారికి మోమెంటుల్ని అందజేశారు, తర్వాత పోలీస్ సిబ్బందిలో కొందరు ఫైర్ సూట్స్ రెస్క్యూ షూస్ కెమికల్ సూట్స్ రెస్పిరేటరీ ప్రొటెక్షన్ ఎక్విప్మెంట్ తదితర ఎక్విప్మెంట్స్ ని ఉపయోగించిన వారిని తో మాట్లాడారు శిక్షణ తీసుకున్నటువంటి పోలీస్ సిబ్బందితో డిఐజి గారు అడిగి వారిని విచారించి ఏఏ అంశాల మీద వారు ట్రైనింగ్ అయ్యారు ఆ ట్రైనింగ్ వల్ల వాళ్లకు ఎంత అవగాహన కలిగిందో వాళ్లని అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా స్టోర్స్ లో ఉన్నటువంటి ఎం.ఎ.ఎస్.ఆర్.ఎం స్టోర్స్ లో ఉన్నటువంటి వివిధ అగ్నిమాపక పరికరాలు భద్రతా పరికరాలను రెస్క్యూ లో ఉపయోగించేటటువంటి ఎక్విప్మెంట్స్ ని చూసి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు ఆ సమయంలో సెక్రటరీ జెట్టి సుబ్బారావు గారు, డీఐజీ గారికి అన్ని చూపిస్తూ వివరించారు. ఆ తర్వాత తదుపరి ట్రైనింగ్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగినటువంటి ముగింపు సమావేశంలో డిఐజి గారు ప్రసంగిస్తూ ఈ ఫార్మాసిటీ జోన్లోనూ అదే విధంగా అచ్యుతాపురం ఇండస్ట్రియల్ జోన్ లో కానీ పరిశ్రమల్లో జరిగేటటువంటి అత్యవసరటువంటి ప్రమాద ఘటనలకు సమయంలో పోలీస్ సిబ్బంది వారు తగిన పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్మెంట్ ని ఉపయోగించుకుని అక్కడ జరిగినటువంటి సిచువేషన్ దగ్గర ఎలాంటి కెమికల్స్ వాటి కరెక్ట్ స్టిక్స్ అవి వాటి ప్రభావం ఎలా ఉంటుందో తెలుసుకుని మాత్రమే ఫ్యాక్టరీలోనికి ప్రవేశించాలి అని వారికి తెలియజేశారు దానికి కావలసినటువంటి పర్సనల్ ప్రొటెక్టివ్ ఎక్విప్మెంట్ కానీ వివిధ ఫైర్ ఎక్కువ మెన్షన్ ఎక్కువ పెంట్స్ గాని ఫ్యాక్టరీ యొక్క అందుబాటు గేట్లు దగ్గర అందుబాటులో ఉంచితే ఇలా బయట నుంచి వచ్చిన వారు వాటిని ఉపయోగించి మాత్రమే లోనకి రిస్క్ ఏరియాలోకి వెళ్లడానికి బాగుంటుందని ఆయన సూచించారు తర్వాత మోక్ డ్రిల్స్ ద్వారా ఇండస్ట్రీలో ఉన్నటువంటి ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ వారు ఫుల్ ట్రైనింగ్ అయ్యి ప్రమాదాలు జరిగినప్పుడు మొదటి నివారణ వాటిని మిటికేట్ చేయడంలో వారి పాత్ర చాలా ముఖ్యమని ఆయన చెప్పారు ఆ విధంగానే ఎం.ఎ.ఎస్.ఆర్.ఎం యొక్క సర్వీసెస్ ని అన్ని ఇండస్ట్రీలో వాళ్ళు ఉపయోగించుకోవాలని అచ్యుతాపురం ఎస్.ఈ. జెడ్ లో కూడా



ఎం.ఎ.ఎస్.ఆర్.ఎం లాంటి రిస్కుమెడికేషన్ సెంటర్ ని ఏర్పాటు చేయాలని డీజీ గారు ఫ్యాక్టరీస్ మేనేజ్మెంట్ వారిని కోరారు ఈ సందర్భంలో అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ అయినటువంటి ఎం శ్రీనివాస్ గారు చిన్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో ఫార్మా పరిశ్రమల యొక్క లో ఉన్న భద్రత అంశాల గురించి భద్రత సూచనలు ఎలా పాటిస్తున్నారు ప్రమాదాలు జరగడానికి కారణాలు ఎలా ఉంటాయో ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్స్ ఎలా పనిచేస్తారో ఈ అంశాలను తర్వాత ప్రమాదాల కారణాలను ఎలా నివారించవచ్చు అవన్నీ కూడా ఆయన పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సత్యనారాయణ, సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్, డిప్యూటీ చీఫ్ ఫ్యాక్టరీస్ శివశంకర్ మరియు ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పరవాడ పోలీస్ స్టేషన్ ను సందర్శించి , తనిఖీ చేసిన విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపినాథ్ జట్టి ఐ.పి.ఎస్

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 19 : వార్షిక తనిఖీల్లో భాగంగా పరవాడ సబ్ డివిజన్ కార్యాలయం పరవాడ పోలీస్ స్టేషన్ లను సందర్శించి తనిఖీ చేసిన విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి ఐపీఎస్. పోలీస్ స్టేషన్ కివిచ్చేసిన డీఐజీ కి ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ కె.వి. సత్యనారాయణ, పరవాడ సిఐ ఆర్.మల్లికార్జునరావు పూల మొక్కలను అందజేసి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిఐజి గోపినాథ్ సందర్శిస్తూ ఫోక్సో కేసులు ,ఎస్సీ,ఎస్టీ కేసులు సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలను సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.రోడ్డు భద్రతా నియమాల పట్ల ప్రజలకు, విద్యార్ధులకు అవగాహన కార్యక్రమాలు సబ్ డివిజన్ పరిధిలో విస్తృతం చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు మరియు రవాణా జరిగే మార్గాలలో ఆకస్మిక/ డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం డీఐజీ గోపినాథ్ సిబ్బంది వద్ద నుండి గౌరవ వందనం స్వీకరించి, పరవాడ సబ్ డివిజన్ కార్యాలయం మరియు పరవాడ పోలీస్ స్టేషన్ ల యొక్క పరిసర ప్రాంతాలను, సబ్ డివిజన్ కార్యాలయం ,పోలీస్ స్టేషన్ లలో నిర్వహిస్తున్న రికార్డుల ను క్షుణ్ణం గా పరిశీలించారు. సబ్ డివిజన్ కార్యాలయం మరియు పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.సబ్ డివిజన్ పరిధిలో జరిగే తీవ్రమైన కేసుల ఆరా తీశారు. ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు ఇచ్చారు. పెండింగ్ కేసులలో విచారణ వేగం పెంచి, త్వరితగతిన కోర్టుకు నివేదించాలా అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. సబ్ డివిజన్ కార్యాలయ ఉన్న రికార్డులను తనిఖీ చేసి, బ్యాడ్ క్యారెక్టర్ వ్యక్తులపై నిఘా కొనసాగించాలని తెలిపారు.బ్యాంకులు మరియు ఏటీఎం ల వద్ద, ముఖ్య కూడళ్ళ వద్ద సీసీ



టీవీ కెమెరాలను ఏర్పాటు చేసేలా ప్రజలకు ఇతర వ్యాపార సంస్థలకు అవగాహన కల్పించాలన్నారు. నిఘాను ముమ్మరం చేయడంలో భాగంగా మహిళా సంరక్షణ కార్యదర్శుల వారి పరిధిలో గ్రామాల్లో జరిగే సమాచారం పై చర్యలు చేపట్టాలని, అలాగే స్కూల్స్ లో మహిళా చట్టాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తదితర విద్యార్థులకు అవగాహన కల్పించేలా సూచనలు ఇవ్వాలని తెలిపారు. గంజాయి నియంత్రణకు చర్యలు చేపట్టాలని, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్ధాలను ప్రజలు, విద్యార్డులకు “సంకల్పం” కార్యక్రమంతో అవగాహన కల్పించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారించేందుకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని, రోడ్డు భద్రతా నియమాల పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు సబ్ డివిజన్ పరిధిలో విస్తృతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పరవాడ డి.ఎస్.పికె.వి. సత్యనారాయణ , పరవాడ సిఐ ఆర్.మల్లికార్జునరావు , మరియు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం వారి హుండీ లెక్కింపు



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం డిసెంబర్ 19: ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గురవాయి గూడెం గ్రామంలో వేంచేసిన మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు కుండీలను తెరిచి లెక్కించడం జరిగింది. సదరు లెక్కింపునకు సిహెచ్ శ్ ఉదయ్ కుమార్ బాబు తనిఖీదారు దేవాదాయ ధర్మాదాయ శాఖ తాడేపల్లిగూడెం మరియు లక్కవరం పోలీస్ స్టేషన్ ఏ ఎస్ ఐ భాస్కర్ వారి పర్యవేక్షణలో కేవీపీ బ్యాంక్ సిబ్బంది సమక్షమున హుండీలను తెలిసి లెక్కించగా 51 రోజులకు గాను దేవస్థానము హుండీల ద్వారా రూ. 43,77,549/ అన్నదానం హుండీ ద్వారా రూ1,87,021/లు, వెరసి మొత్తం ఆదాయం రూ45,64,570/ లు దేవస్థానమునకు సమకూరినది అని ఆలయ సహాయ కమిషనర్ మరియు కార్య నిర్వహణ అధికారిని %=ఎ% చందన తెలియజేశారు.

# అమెరికా పర్యటన ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన - సొంగ రోషన్ కుమార్

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం డిసెంబర్ 19: అమెరికా పర్యటన విజయవంతంగా ముగించుకుని కుటుంబ సమేతంగా స్వదేశానికి విచ్చేసిన చింతలపూడి నియోజకవర్గానికి విచ్చేసిన చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు శృంగా రోషన్ కుమార్ కి పుష్పగుచ్ఛవిచ్చి స్వాగతం పలికిన కూటమి నాయకులు.



# నూతన కార్యవర్గ నియామకం

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం డిసెంబర్ 19: ఏలూరులో జరిగిన ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏలూరు జిల్లా జాయింట్ సెక్రెటరీగా వన్ టీవీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చిన్న ముంతల వెంకటేశ్వర్లు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా కె రవి కిరణ్, జిల్లా జాయింట్ సెక్రెటరీగా కే శ్రీనివాసరావు ఎన్నికయ్యారు వీరందరినీ ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# పేద కుటుంబ యువతి వివాహానికి టేకు మంచాలు అందజేసిన బి.టి.ఆర్.



తొలి అడుగు, ఇల్లంతకుంట, డిసెంబర్ 19 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం జవహరిపేట గ్రామానికి చెందిన పేద కుటుంబం తిప్పరవేణి అందయ్యా - రాజవ్వ కూతురు లావణ్య - శ్రీకాంత్ వివాహానికి (10000) పది వేల రూపాయల విలువగల టేకు మంచాలను బి.టి.ఆర్. పౌండేషన్ ద్వారా సహాయం అందజేసిన బెంద్రం తిరుపతిరెడ్డి. ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల వివాహలకి ఎల్లపుడు సహాయాలు అందిస్తూనే వుంటామన్నారు. గ్రామాలలో యువకులు , సేవా ప్రతినిధులు మాకు సమాచారమాందించలన్నారు. ఈ సహాయ సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న ఫౌండేషన్ సేవా ప్రతినిధులు కేతిరెడ్డీ గజేందర్ రెడ్డి, గౌరవేణి శ్రీకాంత్, మేరుగు రాజు, జెట్టి మల్లేశం, కాంపెల్లి బాబు, మందపెల్లి వెంకటేష్, చిపెల్లి హనుమంత్, పల్లె నర్సయ్య, జెట్టి అశాలు, జెట్టి నర్సయ్య,చిపెల్లి మోహన్, అభి, జైపాల్ ,నవీన్, తదితరులు పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు.

# అర్హులైన పేదవారికి ఇల్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం.

**- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.**



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 19 : అక్బర్ పేట భూంపల్లి మండలంలోని అక్బర్ పేట మండల కేంద్రము లో ఇల్లు లేని వారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో ఇల్లు లేదని దరఖాస్తు చేసుకున్నా వారి ఇంటి వద్దకు వెళ్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ అక్బర్ పేట భూంపల్లి మండలంలోని అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిపక్ష నాయకుల మాటలు విని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో అందరికీ న్యాయం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ వంశీ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు బాల్తే వెంకటేశం, కూతురి చందు, తిప్పనబోయిన విజయ తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్




తొలి అడుగు, ఇల్లంతకుంట, డిసెంబర్ 19 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల మాల మహానాడు నాయకులు ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తూ రాష్ట్ర మాల మహానాడు తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి తరలి వెళ్లకుండా ఇల్లంతకుంట పోలీసులు తెల్లవారుజామున అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ నివాళ్లు అర్పించిన సంఘ ప్రతినిధులు



తొలి అడుగు, చిన్నకోదూర్, డిసెంబర్ 19 : హైదరాబాదును దేశానికే ఆదర్శనంగా తీర్చిదిద్దిన మహోన్నతమైన వ్యక్తి కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ అని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం నాడు చిన్నకోదూరు మండల కేంద్రంలోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్ లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రైతుబంధు మాజీ డైరెక్టర్ మేడికాయల వెంకటేశం ముదిరాజ్ తో కలిసి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ.... హైదరాబాద్ తొలి మేయర్ గా కృష్ణ సార్ ముదిరాజ్ హైదరాబాద్ దశ దిశలను నిర్ణయించి భారతదేశానికే హైదరాబాదును ఆదర్శంగా తీర్చి దిద్దడం వల్లే ఇవాళ తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ ఆయువుపట్టుగా నిలిచిందన్నారు. ముదిరాజ్ జాతి కోసం ఆనాడే రాష్ట్ర సంఘం ఏర్పాటు చేసి ముదిరాజ్ హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప పోరాటయోధుడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మేడికాయల వెంకటేశం, జంగిటి ఆనందం, చెరుకు నారాయణ, ఇట్టమేన శ్రీశైలం, ఇట్టమేన బాబు, యువ నాయకులు పడితే లింగం, కొత్త బాలరాజ్, రాగిరి చెంద్రం, నిమ్మల శేఖర్, బాల్లింగ్ రమేష్, చెరుకు ఎల్లేశ్, యాట పెద్ద రాజు, గడ్డమీది రాజేశం, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# హెూం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలి.



తొలి అడుగు, ఇల్లంతకుంట, డిసెంబర్ 19 : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఇటీవలే రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్ అంబేద్కర్ అని పొగడడం ప్యాషన్ అయిపొయిందని అంబేద్కర్ పేరుకు బదులు హిందు దే వుళ్ళను స్మరిస్తే స్వర్గానికి పో తారని మాట్లాడి మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానపరిచిన అమిత్ షా తీరును వ్యతిరేకిస్తూ అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘాల నాయకులు పసుల వెంకటి మాట్లాడుతూ దేశ హెూంశాఖ మంత్రి అమిత్ షా ఈ భూమి మీద కంటే స్వర్గలోక ప్రాప్తి కొరకు ఆ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని నీ కుటిల నీతిని ప్రదర్శించడం రాజ్యాంగాన్ని అవమాన పరచడమే అవుతుంది అని అన్నారు. ఈ రోజు మహనీయుడు రాసిన రాజ్యాంగం ద్వారానే ఆ అయోధ్య రాముడికే మోక్షం ఇచ్చాడు, అంతేకాకుండా నీవు ఎలా పరిపాలన చేయాలన్నది ఏ దేవుడు చెప్పలేదు, రాజ్యాంగం ద్వారానే తెలుసుకున్నావు అనే సంగతి మరిచావ అని, నీకు మోక్షం కావాలంటే చచ్చిపోయి నీ దేవుడు దగ్గరికి వెళ్లిపో నీకు స్వర్గం కనిపిస్తది,అంతేకాని ఇలాంటి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే దేశ బహిష్కరణ తప్పదని హెచ్చరించారు. అంతేకాకుండా నిన్ను గతంలో గుజరాత్ ప్రభుత్వం రాష్ట్ర బహిష్కరణ చేసిన సంగతి మరిచావా షా అని,అది కూడా హెూం మంత్రిగా ఉన్నపుడే అని మరొకసారి గుర్తు చేస్తూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానించిన నీయొక్క పార్లమెంటరీ సభ్యత్వాన్ని తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు పసుల వెంకటి,తడకపెల్లి భూమయ్య, పట్నం మహేందర్,బెజ్జంకి శ్రీనివాస్,కుంటాల రామచంద్రం, మచ్చ ప్రభాకర్, బట్టి క్రాంతి,బర్ల చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు

**- ఇందిరమ్మ కమిటీ సభ్యుడు విజయ్ రాథోడ్**



తొలిఅడుగు, అమనగల్, డిసెంబర్ 19 : అమనగల్ మండల పరిధిలో గుడితండాలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేయడం జరిగింది. బడుగుబాలహీన వర్గాల పేదలకు కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇండ్లు అని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు విజయ్ రాథోడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను గురువారం అమనగల్లు మండలంలోని గుడితాండ లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశానుసారము పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య తో కలిసి సర్వే చేపట్టడం జరిగింది. విజయ్ రాథోడ్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలు ప్రజా పాలనలో సమర్పించిన దరఖాస్తు ఆధారంగా కార్యదర్శి ఇందిరమ్మ యాప్ ద్వారా సర్వే చేపట్టడం జరుగుతుందని, ఇందిరమ్మ పథకం కింద పూర్తి సాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్ళను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను. వినోద్. రవీందర్. తావుర్య. దేవల్లి. కవిత. హేమి. శారద తదితరులు పాల్గొన్నారు.